# కాంప్రమైజ్

-రావిపల్లి నారాయణరావు




రామాలయం గేటు దగ్గర నిలబడి రిక్షా కోసం చూస్తున్నాను. రోడ్డు నిర్మానుష్యంగా ఉంది. వీధి లైట్లు మందంగా వెలుగుతున్నాయి. టైం ఎనిమిది కావస్తోంది. గడచిన పదిరోజుల నుంచి రామాలయంలో సీతా కళ్యాణం హరికథా కాలక్షేపం జరుగుతోంది. ఈ పది రోజుల నుంచి హరికథకు వెళ్ళాలని ప్రయత్నిస్తున్నాను. కాని వీలు చిక్కలేదు. ఈ రోజు పని తొందరగా అయింది. రిక్షాలో బయల్దేరాను.

రిక్షా దిగి ఆలయంలో అడుగుపెట్టేసరికి కథ మంచి రసవత్తరంగా సాగిపోతోంది. కూచోడానికి ఎక్కడా ఖాళీ కనబడక పోవడంతో వెనుక వరుసలో స్థలం చూసుకుని చతికిలబడ్డాను.

రాకుమారులు ఒక్కొక్కరు లేచి విల్లు ఎత్తడానికి ప్రయత్నిస్తున్న సంఘటన వివరిస్తూ శ్రోతల దృష్టిని ఆకట్టుకుంటున్నారు హరిదాసుగారు.

'ఎంతసేపయిందమ్మా కథ మొదలెట్టి?' అడిగింది నా ప్రక్కన కూర్చున్న ఒక పెద్దావిడ. ఆమె అప్పుడే వచ్చి నా పక్కన సెటిలయినట్టుంది.

"ఏమో, నేనూ యిప్పుడే వచ్చాను" అన్నాను.

అంతా కథలో లీనమైపోయారు. అంతలో రెండు జీపులు వచ్చి రోడ్డు మీద ఆగాయి. పోలీసు సిబ్బంది దిగి ఆలయ ప్రాంగణంలోకి హడావిడిగా దూసుకురావడంతో హరిదాసుగారు కథ చెప్పడం ఆపి ఆశ్చర్యంగా చూస్తూ నిలబడ్డారు. శ్రోతలలో అల్లకల్లోలం చోటు చేసుకుంది.

'లేవండి, లేవండి.... ఆలయంలో బాంబులు పెట్టారు, అంతా బయటకు నడవండి.' జనాల్ని బయటకు వెళ్ళగొడుతున్నారు పోలీసులు.

ప్రాణాల్ని గుప్పెట్లో పెట్టుకుని బయటకు పరుగులంకించుకున్నారు జనాలు. పని కట్టుకు వచ్చినా కథ పూర్తిగా వినలేకపోయానని మనసులో బాధపడుతూ గేటు దాటి రోడ్డు మీదకు వచ్చి నిలబడ్డాను. రిక్షా ఒక్కటీ కనబడలేదు. టైం ఎనిమిది దాటింది.

ఆలయం నుంచి బయటకు వచ్చిన జనం ఎవరి గూటికి వారు చేరుకోనడంతో ఆ రోడ్డు నిర్మానుష్యమైంది. అయితే అల్లంత దూరాన అవతలి గోడనానుకుని నాలాగే వయసు మళ్ళిన ఒక మహిళ ఎవరికోసమో రోడ్డువైపు చూస్తూ ఉండడం మసక వెలుతుర్లో నా దృష్టిని పడింది. ఒకరికొకరు సహాయంగా ఉండొచ్చునని తలచి నేను ఆగోడ దగ్గరకు చేరుకున్నాను. నేను వెళ్ళగానే ఆమె నావైపు తిరిగింది. ఎప్పుడో ఎక్కడో చూసిన మనిషిలా కనిపించింది. కాని వెంటనే గుర్తు పట్టలేకపోయాను. ఆమె తల ముగ్గుబుట్టలా ఉంది. చేతికి గాజులు లేవు. నుదుట కుంకుమ లేదు. కట్టుకున్న చీర ఆమె తలవెంట్రుకల్లాగే తెల్లగా ఉంది. మరికొంచం దగ్గరగా వెళ్ళి ఆమె ముఖంలోకి సూటిగా చూశాను. రెప్పపాటు కాలం అలా చూశానో లేదో అప్రయత్నంగా నా నోటి నుంచి 'శాంతీ' అన్నమాట ధ్వనించింది.

శాంతి, నేను చిన్ననాటి స్నేహితులం, స్నేహితులమేకాదు, క్లాస్‌మేట్స్‌మి కూడా. ఒకే కంచంలో తిని ఒకే మంచం మీద నిద్రపోయే చనువు మా యిద్దరి మధ్య ఉండేది. శాంతి నాలా ఎక్కువగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేది కాదు. 'స్టేజి ఎక్కి నీలా మాట్లాడే ధైర్యం నాకు లేదే మాలతీ' అంటుండేది. అందుకే నాటకాలకు, ప్రసంగాలకు ఆమె దూరంగా ఉండేది. కాని ఆమెకుండే ఓర్పు, సహనం మా ఫ్రెండ్స్‌లో మరెవరికి ఉండేవికావు.

ప్రాణ స్నేహితురాలు శాంతిని జీవితంలో మళ్ళీ కలుసుకుంటానని నేను కలలో కూడా అనుకోలేదు.

నామాట వినగానే - 'మాలతీ, నువ్వా!' గట్టిగా వాటేసుకుంది శాంతి.

"చాలాకాలమైంది కదూ... నిన్ను చూసి..... నువ్వీ ఊళ్ళోనే ఉంటున్నావా?... ఎక్కడుంటున్నావ్....? అదేవిఁటే నువ్వు కూడా నాలాగే.... ఎన్నాళ్ళయింది మీ వారు పోయి....? సారీ శాంతీ, ఇలా అడుగుతున్నానని బాధపడకు. పెళ్ళికాక ముందు ఎన్నో ఊహించుకుంటాం. పెళ్ళయిన తర్వాత లేనిపోని ఆశలు పెంచుకుంటాం, బాధ్యతలను తలపై వేసుకుంటాం. కాని మనం తలచింది ఒకటైతే దేవుడు చేసింది మరొకటి. కష్టాలు మనిషికి కాక మానుకొస్తాయా.....? ఏవిఁటో నేనే వాగుతున్నాను, నువ్వు మాట్టాడ్డం లేదు" అన్నాను.

'మాలతీ, నువ్వు మారలేదుస్మీ - చదువుకునే రోజుల్లో కూడా నువ్వు మాట్టాడ్డం మొదలిడితే ఎదుటివారు నోరు తెరిచేవారు కాదు. నువ్వు వారికి అవకాశం యిస్తే కదా!' నవ్వింది శాంతి.

'అవును, అడగటం మరిచాను - నువ్విక్కడ నిలబడి ఉన్నావేంటి?'

'నేను ఈ ఊళ్ళోనే ఉంటున్నాను. నాలుగు రోజుల నుంచి హరికథకు హాజరవుతున్నాను. ఈ రోజు ఈ బాంబుల హడావిడి వలన కాని హరికథ ముగిసేసరికి టైమ్ తొమ్మిదవుతుంది. నాకు తెలిసిన ఒక అబ్బాయి.... పేరు గోపి, ఉన్నాడు. ఇక్కడకు నాలుగడుగుల దూరంలో అతనికి ఒక షాపుంది. షాపు మూసాక అతను ఈ రోడ్డు గుండా తన యింటికి వెళ్తాడు. కథ పూర్తికాగానే నేను గోపి కోసం యిక్కడ నిలబడతాను. నాకు తోడుగా గోపి హోమ్ వరకు వస్తాడు' చెప్పింది శాంతి.

'హోమ్ అంటున్నావేంటి? ఏ హోమ్' అడిగాను.

'వృద్ధులకు, అనాధులకు వసతి కల్పించే హోమ్ - హోమ్ ఫర్ ది ఏజిడ్.'

శాంతి చెప్పిన మాటలు విని నేను షాక్ తిన్నట్టయిపోయాను. కొన్ని క్షణాల వరకు నా నోటంట మాట రాలేదు.

'ఏమైందే - మాటాడకుండా అలా నిలబడి పోయావ్' అడిగింది శాంతి.

'అదికాదు శాంతి, నువ్వు హోమ్‌లో ఎందుకు చేరావ్? నీకో కొడుకు ఉన్నట్టు క్రిందటి సారి మనం కలుసుకున్నప్పుడు నువ్వు చెప్పావు - అవునా.'

'అవును, చెప్పాను'

'మరి నువ్వు హోమ్‌లో చేరితే నీ కొడుకు కామ్‌గా ఊరుకున్నాడా? కోడలెలా పంపింది నిన్ను హోమ్‌కి?'

'ఇదంతా కోడలు వలనే జరిగింది.... అడ్డాల

## హీరో ఏడీ?

రేణుకా చౌదరి'కి ఫైర్‌బ్రాండ్ అన్న పేరుంది గాని నిజానికి చిన్నపిల్ల మనస్తత్వం... సరదాగా నవ్వుతూ కబుర్లు చెప్పే వాళ్ళంటే యింకా సరదాగా మాట్లాడుతుంది.

మీరు చాలా అందంగా వుంటారు. సినిమా నటులందరూ రాజకీయాల్లో కొస్తున్నారు. మరి మీ రాజకీయనాయకులు సినిమాల్లోకొస్తే బావుంటుంది కదా.... మీరో సినిమాలో హీరోయిన్‌గా నటించవచ్చు కదా? అనడిగిన ప్రశ్నకు సమాధానంగా 'నేను సిద్ధమే! హీరో ఏడీ!' అంటూ ఫక్కున నవ్వేసింది ఏమాత్రం పట్టించుకోకుండా. దటీజ్ రేణుక!



[illegible] బిడ్డలు కాని గెడ్డాలనాడు కాదని ఎవరో చెబుతుంటే చిన్నప్పుడు నేను విన్నాను. ప్రాస కోసం అలా ఒక సామెత కల్పించి ఉంటారని ఆ రోజు నేను తలచాను కాని అది అక్షరాలా నిజమవుతుందని నేను కలలో కూడా ఊహించలేదు. నాలుగు పదులు నిండగానే సంసార బాధ్యతలను నా తలపై వేసి మావారు శాశ్వతంగా కన్నుమూశారు. అప్పటికి నా కొడుకు వయసు పదిహేను సంవత్సరాలు. సర్వీసులో ఉండగా ఆయన చనిపోవటం వలన కంపెనీ నుంచి పెద్ద మొత్తమే అందింది. డబ్బుని ఎఫ్.డి.లో వేసి, దానిపై వచ్చిన వడ్డీతో సంసారాన్ని ఈదుకొచ్చాను. అబ్బాయి బుద్ధిమంతుడు. నా మాటకు ఎప్పుడు ఎదురు చెప్పేవాడు కాదు. నాకు వంట్లో బాగులేని రోజు వాడు నిశ్చింతగా నిద్రపోయేవాడు కాదు. భర్త పోయిన తర్వాత నా ఆశలన్నీ వాడి మీదే పెట్టుకుని జీవించాను. వాడు పి.జి చేసి ఒక పెద్ద కంపెనీకి మేనేజర్ అయ్యాడు. ఆ శుభవార్త విన్నరోజు నా మనస్సు ఆనందంతో ఉప్పొంగిపోయింది. ఆయనే బ్రతికి ఉంటే ప్రయోజకుడైన కొడుకును చూసి ఎంత సంబరపడిపోయేవారోనన్న ఆలోచనతో ఆ రాత్రి నేను నిద్రపోలేదంటే నువ్వు నమ్మవు. ఇక వాడిని ఒక యింటి వాడిని చేసి నా తల భారాన్ని దించుకోవాలని తలచాను. ఆ విషయం వాడి చెవిలో వేసి ఒక మంచి సంబంధం కోసం చూస్తున్నానని చెప్పాను. వాడు నా మాటను త్రోసి పుచ్చలేదు. వాడికి నచ్చిన పిల్లను చూసి పెళ్ళిచేశాను. పెళ్ళయిన తర్వాత మా వాడి మనసు మారిపోయింది. అప్పటి నుంచి నా మంచి చెడ్డలు వాడు పట్టించుకోలేదు. కోడలు నన్ను ఒక అంటరాని మనిషిగా చూసినా వాడు నోరు మెదపలేదు. నేను ఆ పూట భోజనం చేసానా, లేదా అన్న విషయం వాడికి అక్కర్లేకపోయింది. నా ఆరోగ్యం దెబ్బతింది. నా మంచం స్టోర్ రూమ్ లోకి లాగేసారు. నాలుగు మెతుకులు కంచంలో వేసి ఆ గదికి పని మనిషి ద్వారా పంపించేది కోడలు. వంట్లో బాగులేక వారం రోజులు నేను మంచం పట్టాను. ఒక రోజు కూడా మొహం చూపించలేదు నా కొడుకు. ఆ యింట్లో జీవితం సాగించడం దుర్లభం అనిపించింది. ఆ విషయం కొడుకు, కోడలికి చెప్పి నేను హోమ్‌లో చేరాను. ఎఫ్.డి. లపై వచ్చిన వడ్డీ హోమ్‌కు చెల్లిస్తున్నాను. నేను తీసుకున్న యీ నిర్ణయాన్ని ఎవరూ హర్షించలేదు. నాదే తప్పని చాలామంది అన్నారు. ఎంతయినా కొడుకు, వాడు ఏమి చేసినా అక్కడే పడుండాల్సింది - అన్నారు కొందరు.... మాలతీ, నువ్వు చెప్పు - నేను తప్పు చేసానంటావా?' నా మొహంలోకి సూటిగా చూసింది శాంతి.

'చూడు శాంతీ! నీకున్న ఓర్పు నాకు లేదు. ఆ విషయం నీకు తెలుసు. నువ్వు ఏ పని చేసినా బాగా ఆలోచించి చేస్తావు. ఆ సంగతి నాకు తెలుసు. బాధపడ్డదానివి నువ్వు. నీకు నచ్చిన రీతిలో ఒక నిర్ణయాన్ని తీసుకున్నావు. అది తప్పయినా రైటయినా విమర్శించే అధికారం ఎవరికీ లేదు. నువ్వు చేసిన పని తప్పని నేను చెప్పను. కాని యీ వయసులో నీకిలాంటి పరిస్థితి కలిగినందుకు నేను చాలా బాధపడుతున్నాను. ఎందుకంటె నువ్వు, నేను స్వంత అక్క చెల్లెళ్ళా కలిసి మెలిసి తిరిగాం. అదిసరే.... ఇలా మనం కబుర్లు చెప్పుకుంటూ పోతే గంటలేకాదు, రోజులే మనకు తెలియకుండా దొర్లిపోతాయి. ఇప్పటికే చాలా పొద్దుపోయింది. నువ్వు ఎదురు చూసే ఆ గోపి యికరాడెమో.... తోడుగా నేను నీతో హోమ్ వరకు రానా?' అడిగాను నేను.

'అదిగో - గోపికి నూరేళ్ళాయుషు, మాటల్లోనే వచ్చాడు.' అంది శాంతి, సైకిల్ దిగుతున్న గోపిని చూసి. నన్ను గోపికి పరిచయం చేసింది శాంతి. తర్వాత శాంతి చెప్పిన మాట విని రెండు రిక్షాలను వెంట బెట్టుకు వచ్చాడు గోపి.

నేనొక రిక్షాలో కూర్చున్న తర్వాత, శాంతి కూర్చున్న రిక్షా వెంట సైకిల్ తొక్కుతూ వెళ్ళాడు గోపి.

ж ж ж

హరికథా కాలక్షేపానికి వెళ్ళిన తర్వాత చాలా రోజుల వరకు శాంతిని కలుసుకోలేకపోయాను. ఆ రోజు రిక్షా ఎక్కి వెళ్ళిపోయే తొందర్లో నా యింటి అడ్రసు శాంతికి యివ్వడం మరచిపోయాను. శాంతి ఉంటున్న ఓల్డేజ్ హోమ్ అడ్రసు నాకు తెలుసు. అయితే ఇంట్లో పని వొత్తిడి వల్ల నేను హోమ్‌కు వెళ్ళలేకపోయాను. మూడు నెలలు గడచిన తర్వాత ఒక రోజు నేను బజారుకెళ్ళి రెండు సంచులతో కాయగూరలు మోసుకు వస్తుండడం శాంతి చూసింది. నన్ను చూడగానే శాంతి రిక్షా దిగి పోయింది. డబ్బులిచ్చి రిక్షాను వెళ్ళిపొమ్మంది.

'ఏమిటి మాలతీ యీ అవతారం! కాలేజీ యూనియన్ లీడర్‌గా పనిచేసిన ఆ మాలతీనా యిలా మారిపోయింది. బజారుకెళ్ళి వస్తున్నావా? - ఏం, మీ అబ్బాయి లేడా?' అడిగింది శాంతి.

'అబ్బాయా, ఎందుకు లేడు, ఉన్నాడు.' అన్నాను నుదుటి మీద చోటు చేసుకున్న స్వేదబిందువులను తుడుచుకుంటూ.

'ఈ బరువు మోసుకుని నువ్వే తీసుకెళ్ళాలా?'

'ఇంకెవరున్నారు చెప్పు? ఉదయం ఎనిమిది కొట్టకముందే అబ్బాయి కార్లో ఆఫీసుకెళ్ళిపోతాడు. రాత్రి తొమ్మిది గంటలకే తిరిగి వచ్చేది. మరి కోడలి సంగతంటావా - దానికున్న గొడవలు దానికున్నాయి.... మహిళా మండలి ప్రెసిడెంట్, మున్సిపల్ కౌన్సిలర్.... మరి ఆమెకు తీరికెక్కడిది? అయినా మనపని మనం చేసుకుంటే తప్పేవిటి చెప్పు' నా మాటలు వింటూ శాంతి నా వెనుక నడుచుకుంటూ వస్తోంది. నా చేతిలోని ఒక సంచి తీసుకుని ఆమె పట్టుకుంది.

'తప్పని నేననలేదు మాలతీ - పనిచేయటానికి మనకు శక్తి ఉండాలంటావా?'


'మనసు పని మీద లగ్నం చేస్తే ఏదీ బరువనిపించదు శాంతీ!'

'మాలతీ - నువ్వు చాలా మారిపోయావ్. ఈ మార్పు నీకు ఎలా వచ్చిందోనని నేను ఆశ్చర్యపడుతున్నాను. ఎప్పుడూ ఎవరి దగ్గర తలవంచని నువ్వు ఈ రోజు నడుము వంచి బరువులు మోస్తున్నావంటె. నువ్వేదో బాధపడుతూ చెప్పడానికి సంశయిస్తున్నట్టు నాకు తోస్తుంది.'

'మాటల్లోపడి నువ్వు నా వెంట వస్తున్నావేంటి?

## అసూయ నటులు

ఈ రోజుల్లో కొంతమంది హాస్యనటుల్ని అసూయ నటులు అని పిలవాల్సి వస్తుంది. గతంలో సెట్‌లో చాలా ఆరోగ్యకరమయిన పోటీ ఉండేది. ఇప్పుడలా కాదు, డామినేషను ఎక్కువయ్యింది. రచయిత రాసిన స్క్రిప్ట్‌ని తనకెలా కావాలో మార్చుకొనే అర్హత దర్శకుడికే వుంటుంది. మధ్యలో నటులు వేలు పెట్టి.... వాళ్ళకనుకూలంగా మార్చుకుంటే మిగతా నటులేం కావాలి? అంటున్నాడు మల్లికార్జునరావు.



## ఎవరికి తెలుసు?



సూపర్ స్టార్స్‌గా వెలుగొంది పెళ్ళి చేసుకొని సంచలనం సృష్టించిన నటీ నటుల రాజేష్ ఖన్నా, డింపుల్ కపాడియాలు. అయితే.. విడిపోయి కూడా అంతే సంచలనం సృష్టించారు. ఇటీవల ఓ నిర్మాత రాజేష్‌ఖన్నా 'మీరు డింపుల్ కపాడియా సరసన ఏజ్డ్ రోల్‌లో నటించడానికి సిద్ధమేనా? అని అడిగితే వెనకా ముందు చూడకుండా 'య్యస్' అనేశాడు. డింపుల్‌కపాడియా తెలివిగా 'నో' అనేసింది. డింపుల్ బయటికి కురిపించే నవ్వుల వెనక ఎంత సీరియస్‌నెస్ దాక్కుందో... ఎంత బాధ రగులుతుందో ఎవరికి తెలుసు?

హోమ్‌కు వెళ్ళవా?' అడిగాను వెనక్కి తిరిగి.

'నువ్వు టాపిక్ చేంజ్ చేయకు మాలతీ - నేనీ రోజు నీతో మీ యింటికి వస్తున్నాను. అందుకే రిక్షాను వెళ్లిపొమ్మన్నాను?'

'నువ్వు మా యింటికి వస్తావా?'

'ఏం, రాకూడదా?'

'ఎందుకు రాకూడదు - నీకు ఆలశ్యమవుతుందేమోనని......'

'మరేం ఫర్వాలేదు. నేను తిరిగొచ్చేసరికి కాస్త లేటు అవుతుందని హోమ్‌లో చెప్పే వచ్చాను.'

'అయితే పద' అన్నాను.

కబుర్లు చెప్పుకుంటూ ఇద్దరం మా యింటివైపు నడక సాగించాం. ఇంటికి చేరుకునేసరికి యిరవై నిముషాలు పట్టింది. వరండాలో నిలబడి పనికుర్రాడు నాకోసం ఎదురు చూస్తున్నట్టున్నాడు. గేటు తెరుచుకుని నేను, శాంతి లోపల ప్రవేశించగానే పనికుర్రాడు దగ్గరకొచ్చి చెప్పాడు 'చిన్నమ్మగారు మీకోసం ఎదురు చూసి చిరుబురులాడుతూ యిప్పుడే మహిళా మండలికెళ్ళారు. అంట్లన్నీ అట్టాగే ఉంచేసి బజారుకెళ్ళిందా పెద్దమ్మగారు అని మండిపడ్డారు. చిన్నమ్మగారు మహిళా మండలి నుంచి రాకముందే అన్ని అంట్లు తోమి వంటింట్లో సర్దిపెట్టమని మీకు చెప్పమన్నారు.'

'సరేలేరా, అంట్లు తోమే పని నాదే కదా.... లేకపోతే మీ చిన్నమ్మ ఎప్పుడేనా అంట్లు తోమిందా?'

మా యిద్దరి సంభాషణ శాంతి చెవిలోపడింది. ఆశ్చర్యంతో ఆమె అరచేతిని నోటి మీద వేసుకోడం నేను గమనించాను. కోడలు యింట్లో కాలుపెట్టనప్పటి నుండి నేను అవుట్ హౌస్‌లోనే తలదాచుకుంటున్నాను. నాతోపాటు శాంతి అవుట్ హౌస్ లోపలికి వచ్చి చుట్టూ చూసింది.

'ఏవిఁటే మాలతీ - ఈ గదిలో ఒక ఫేన్ లేదు, కుర్చీ లేదు. సున్నం కొట్టి ఎన్నాళ్లైందేవిటి, గోడలన్నీ నల్లగా కనిపిస్తున్నాయి' అడిగింది శాంతి.

'ఆ చదువు, సంస్కారమే నన్నిక్కడ కట్టిపడేసాయి శాంతి. నువ్వు చెప్పినట్టు నేను ధైర్య సాహసాలు గలదాన్నే.... ఒకప్పుడు నేను ఎవర్నీ లక్ష్యపెట్టేదాన్ని కాదు - అది కూడా నిజమే. చూడు శాంతీ, రోజులు ఎప్పుడూ ఒక్కలా ఉండవు. ఓడలు బళ్ళు, బళ్ళు ఓడలు అవుతాయి. అది సహజం నేను ప్రేమించి పెళ్ళిచేసుకున్నాను. అందువలన కన్నతల్లిదండ్రులకు దూరమైపోయాను. భర్తవైపు బంధువులతో వచ్చిన గొడవలలో తలదూర్చి ఆడబడుచులను, మరుదులను వదులుకోవలసి వచ్చింది. జీవితంలో ఎంతో అనుభవం సంపాదించినా నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఒక్కోసారి మనం తప్పటడుగు వేస్తుంటాం. నువ్వు కొడుకు, కోడల్ని విడిచిపెట్టి హోమ్‌లో చేరావు. అటువంటి నిర్ణయం తీసుకోటానికి ముందు నువ్వు చాలా బాధపడి ఉంటావు. ఆ సంగతి నేనూహించగలను. నువ్వలా చేసినందుకు నేను తప్పు పట్టడం లేదు. కుటుంబాలలో రకరకాల సమస్యలు తలెత్తుతుంటాయి. ఆ సమస్యల పరిష్కారం కోసం వెతికే మార్గాలు విభిన్నంగా ఉంటాయి. ఈ పాటికి నా పరిస్థితి కూడా నీకు అర్థమై ఉంటుంది. పెళ్ళయిన చాలా కాలానికి పుట్టిన నా కొడుకు రాఘవకు పెద్ద చదువులు చెప్పించటానికి నేను, మావారు చాలా శ్రమ తీసుకున్నాము. రాఘవకు పెళ్ళయిన పదిరోజులకే మా వారు కాలం చేశారు. ఆయన బ్రతికున్నంత వరకు నన్నెవరు ఎదిరించలేదు. ఆయన చనిపోయాక, కోడలు యింట్లో ప్రవేశించడంతో నా జాతకం మారిపోయింది. కోడలు చెప్పిందే మా రాఘవకు వేదవాక్కయింది. ఇంట్లో కాలు పెట్టిన తోడనే కోడలు నౌకర్లను యిద్దర్ని పని నుంచి తొలగించింది. నన్ను అవుట్ హౌస్‌కు పంపింది.... శాంతీ! నేనొకటి చెబుతున్నాను విను- ఇప్పటి తరం వేరు. ఇది మనతరం కాదు. ప్రపంచంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. అలాగే కన్న బిడ్డలకు, తల్లిదండ్రులకు మధ్య ముందుండే ఆప్యాయతలు, అనురాగాలు ఇప్పుడు లేవు. తల్లిదండ్రులు వారి జీవితాలను తమ బాగు కోసం త్యాగం చేశారన్న విషయం నేటి తరం పిల్లలు ఎంతమంది గుర్తుంచుకుంటున్నారు....? రాఘవ నా రక్తాన్ని పంచుకు పుట్టిన కొడుకు. చిన్నవాడు.... తెలిసో, తెలియకో తప్పు చేస్తే వాడిని మంచి మార్గంలో పెట్టవలసిన బాధ్యతగల దానిని నేను. పెద్దదాన్ని..... తప్పు చేశాడని వాడికి నేను దూరంగా వెళ్ళిపోతే యిక వాడికి, నాకు తేడా ఏముంది? పిల్లలు పుట్టలేదని ఎన్నో బాధలు పడే దంపతులను కళ్ళారా చూస్తున్న మనం, ఉన్న పిల్లల్ని విడిచి దూరంగా వెళ్ళిపోవడం సరైన పద్ధతని నేననుకోను. ఒకే కుటుంబంలో కలసిమెలసి ఐకమత్యంగా ఉండలేని మనం, దేశ ప్రగతికెలా పాటుపడగలం? దేశ సమైక్యతనెలా సాధించగలం?.... అందుకే నేను రాజీ పడి వాళ్ళదారిలోనే నడచుకోటానికి సిద్ధపడ్డాను.' వంటగది పని చూస్తున్న నేను, అటు యిటు తిరుగుతూ మాట్లాడుతున్నాను. ఆ గది ప్రక్కనే ఉన్న మరో గదిలో నా మంచం మీద కూర్చుని నా కబుర్లు వింటోంది శాంతి. పది నిముషాల తర్వాత వంటగది తలుపు మూసి ప్రక్క గదిలోకి వచ్చాను. అంతవరకు నా మంచం మీద కూర్చుని ఉన్న శాంతి కనిపించలేదు.... నాకు చెప్పకుండా శాంతి ఎక్కడికి వెళ్ళి ఉంటుంది? ఆమె మనసుకు బాధ కలిగించే మాటలు నేనేమైనా అన్నానా....? నా మనస్సు పరిపరి విధాల పోయింది.

నాలుగు రోజుల తర్వాత శాంతి ఫోన్‌లో మాట్లాడింది - హోమ్ నుండి కాదు, తన కొడుకు యింటి నుంచి ఫోన్ చేసింది. ఆ రోజు నా మాటలకు స్పందించి, హోమ్ నుండి తన కొడుకు యింటికి వెళ్ళిపోయానని శాంతి చెప్పింది. ఆమె మాటలు విన్న తర్వాత నా మనస్సు గాలిలో తేలిపోయినట్టయింది. ❋